RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

సెప్టెంబర్ : 28 శనివారం సంపుటి : 28 సంచిక : 232




## బొలెరో వాహనంను ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

**- ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు**

2లో

# ఫ్రీ హోల్డ్ భూముల్లో రెవిన్యూ అధికారుల మాయాజాలం




అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 27): గత ప్రభుత్వం లో 20 సంవత్సరాలు నిండిన ప్రభుత్వ భూములకు భూ హక్కును కల్పిస్తూ జిఓ జారీ చేసింది.రెవిన్యూ అధికారులు గత నాయకులతో కుమ్మక్కుఅయ్యి తమ ఇష్టానుసారంగా ఫ్రీ హోల్డ్ భూములుగా మార్చుకున్నారు. తర్లుపాడు మండలం లో 3203 మంది లబ్దిదారులకు గాను 5227 ఎకరాలు ఫ్రీ హోల్డ్ కాగా అందులో ఎక్కువగా బుడ్డపల్లి, లక్ష్మక్కపల్లి, నాగేళ్లముడుపు, మంగళకుంట, కేతగుడిపి తదితర గ్రామాలలో ఎక్కువగా అక్రమాలు జరిగాయి.కేతగుడిపిలో సుమారు 100మంది అనర్హులకు ఫ్రీ హోల్డ్ భూములుగా మార్చారు. ఎకరాకు 30వేలు విఆర్ ఓ రంగయ్య, డిటి ఖలీల్ డబ్బులు తీసుకొని అనర్హులకు ఫ్రీ హోల్డ్ చేసారని గ్రామస్థులు గత సోమవారం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ కు పిర్యాదు చేశారు.మండలంలోని మరికొంత మంది వి ఆర్ ఓ లు కూడా ముడుపులు తీసుకొని 2013,2014 లో అక్రమంగా ఆన్లైన్ చేసుకున్న భూములను ఫ్రీ హోల్డ్ భూములుగా మార్చారు.ఈ అక్రమాలు ఎక్కువగా కేతగుడిపి,లక్ష్మక్కపల్లి, మంగళకుంట, బుడ్డపల్లి, గొల్లపల్లి, కలుజువ్వలపాడు, నాగేళ్ళముడుపు లలో జరిగాయి.ప్రస్తుతం ప్రభుత్వం ఫ్రీ హోల్డ్ భూములపై తర్లుపాడు మండలానికి విచారణ అధికారిగా సివిల్ ఆఫీసర్ ఏం సత్యనారాయణ ను నియమించింది. ఈయన గత బుధవారం వి ఆర్ ఓ లతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం పలు గ్రామల్లో అక్రమాలకు పాల్పడిన వి ఆర్ ఓ లనే మరల సమగ్ర విచారణ చేయాలనీ ఆదేశించారు. అక్రమాలకు పాల్పడిన వి ఆర్ ఓ లతోనే విచారణ చేస్తే ఎలా అక్రమాలు బయటకు వస్తాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లా అధికారులే విచారణ చేస్తే మండలం లో భారీ అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది

## శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభం



**-పట్టించుకోని అధికారులు**

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 27): మండలం లోని నికరంపల్లె గ్రామంలో ఊరికి దగ్గరలో విద్యుత్ స్తంభం పూర్తిగా శిథిలావస్థలో చేరి రెండు నెలలు అయింది. ఎప్పుడు పడుద్దో అనే భయంతో ప్రజలు ఉన్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్న వించుకున్న పట్టి పట్టనట్లుగా

2లో

### నేడు నిర్వహించే

# పాప ప్రక్షాళన

### కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**- వైకాపా ఇన్చార్జి అన్నా**

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 27):తిరుమల లడ్డు ప్రసాదంపై,తిరుమల పవిత్రతపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూముఖ్యమంత్రి హెూదాలో చంద్రబాబు నాయుడు చేసిన పాపం ప్రక్షాళన కావాలని కోరుతూ నేడు పాప ప్రక్షాళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు తెలిపారు. శనివారం పలు ఆలయాల్లో నిర్వహించనున్న భగవంతున్ని ప్రార్థిద్దాం కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు .ఉదయం 9 గంటలకు మార్కాపురం

2లో

# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా ఎంపీడీవో కార్యాలయం...!




**- బరి తెగిస్తున్న దుండగులు..!**

అగ్ని న్యూస్,పెద్దారవీడు (సెప్టెంబర్27):మండలంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, వెలుగు, వ్యవసాయ శాఖ, హౌసింగ్ మరియు గ్రామ సచివాలయ కార్యాలయ సముదాయలు గ్రామానికి కొంచెం వెలుపుల ఉండటం వలన అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. మండల ప్రాంగణాలు మద్యం సీసాలు, నీటి బాటిళ్లతో తాగి పడేసిన ప్లాస్టిక్ గ్లాసులతో దర్శనమిస్తున్నాయి. మండలంలో ప్రధాన కార్యాలయాలు ఉండే ప్రదేశంలో సాయంత్రం అయితే మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నా అడ్డుకునే నాథుడే లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా కొంతమంది కార్యాలయంలో తిష్ట వేసి కార్యాలయానికి వచ్చే బాధితుల వద్ద సెటిల్మెంట్ చేస్తావని డబ్బులు వసూలు చేస్తున్నారని బోగట్టా..? కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగుల తో సంబంధాలు ఏర్పరచుకొని పంచాయతీలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని విమర్శకులు చెప్పుకుంటున్నారు.కొంతకాలంగా సాయంకాలం 5 అయితే కార్యాలయం మాదే అన్న రీతిగా ప్రాంగణంలో అసాంఘిక కార్య క్రమాలు యథేచ్ఛగా సాగిస్తున్నారు.రాత్రివేళ నిత్యం మద్యం సేవిస్తు ,తాగిన తర్వాత ఖాళీ సీసాలు, గ్లాసులు, నీటి బాటిళ్లు,తినుబండారాల వ్యర్థాలను కార్యాలయం చుట్టుపక్కల వదిలి వెళ్తు న్నారు. గతంలో బ్రాందీ షాపుల వద్ద మద్యం సేవించేవారు. ప్రస్తుతం గ్రామంలోని కొన్ని బంకుల వద్ద కూడా మద్యం దొరుకు తుండడంతో అక్కడ కొనుక్కొని నేరుగా కార్యాలయంలోకి వెళ్లి నిరభ్యంతరంగా తాగుతూ ప్రాంగణాన్ని అపవిత్రం చేస్తున్నారు. అసాంఘిక కార్యక్రమాలు చేపట్టిన ఉన్నతాధికారులు ఎవరు ప్రశ్నించకపోవడంతో దుండగులు మరింత రెచ్చిపోతున్నారు.మండల పరిషత్ కార్యాలయం లో హౌసింగ్ అధికారులు పెద్ద మొత్తంలో నిల్వ ఉంచిన ఇసుక దొంగలించి మరింత బరితెగించారు. సుమారు 20 ట్రాక్టర్ల ఇసుక మాయమైన ఘటనపై హౌసింగ్ అధికారులు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఘటనపై

2లో

## బొలెరో వాహనంను ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,పెద్దారవీడు (సెప్టెంబర్ 27): మండలం లోని తోకపల్లి- గొబ్బూరు జాతీయ రహదారిపై రోజురోజుకి ప్రమాదాలు అధికమవుతున్నాయి.పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పెద్దారవీడు మండలం తోకపల్లి గొబ్బూరు జాతీయ రహదారిపై ఎదురెదురుగా వస్తున్న బొలెరో వాహనం ను ద్విచక్ర వాహనం ఢీకొట్టడం తో బైక్ పై వస్తున్న షేక్ ఖాసిం అక్కడికక్కడే మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు పోలీసుల సాయంతో క్షతగాత్రులను మార్కాపురం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పెద్దారవీడు ఎస్సై అనిల్ కుమార్ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా ఎంపీడీవో కార్యాలయం...!

మొదటి పేజి తరువాయి

ఎస్సై సునీల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. కాగా ప్రభుత్వం కార్యాలయం వద్దే ఇసుక చోరీ అవడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధు లు, పోలీస్ శాఖ స్పందించి మండల కార్యాలయం ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్ర మాలు జరుగకుండా రాత్రిపూట గస్తీ నిర్వహించలని, అలాగే నైట్ వాచ్ మెన్ ను ఏర్పాటుచేసి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటూరు.

## శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభం

మొదటి పేజి తరువాయి

వ్యవహరిస్తున్నారని పై అధికారులు చొరవ తీసుకొని నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నేడు నిర్వహించే పాప ప్రక్షాళన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

మొదటి పేజి తరువాయి

శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో, సాయంత్రం5 గంటలకు పొదిలి పట్టణంలో శ్రావణి ఎస్టేట్ నందలి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని,వైసీపీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు,సానుభూతిపరులు తరలి రావాలని కోరారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## స్కూల్ గేమ్స్ లో జిల్లా స్థాయికి ఎంపికైన సాయి బాలజీ విద్యార్థులు




అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 27): నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఎస్ జి ఫ్ గేమ్స్ లో సాయి బాలజీ విద్యార్ధులు సత్తా చాటారు. అండర్-17 లో 100 మీటర్ల పరుగు పందెంలో బి. మేఘన, ఛెస్ బి. శ్రీ వల్లి,షెటిల్ లో త్రిభువన శ్రీ, షెటిల్ బాయ్స్ లో అభిలాష్, యోగ లో మేఘన, నవ్యశ్రీ, ఛెస్ లో ప్రణత, హైజంప్ లో మేఘన లు సత్తా చాటారు.అండర్14 లో 100 మీటర్ల పరుగు పందెంలో సాయి ప్రదీప్, షార్ట్ పుట్ లో ఉమా అక్షయ, యోగ దీపిక, ఛెస్ లో దివ్య శ్రీ, షెటిల్ బాయ్స్ లో అద్నాన్, భార్గవ రెడ్డి సాయి ప్రణదీప్ కబడ్డి, వాలిబాల్ లో లతిక, ధనుష్ వాలిబాల్ జిల్లా లెవెల్ కి ఎంపికైనట్టు పాఠశాల డైరెక్టర్ పి. ప్రకాశరావు, పీ. డి. వలి, పి. ఇ. టి వెంకటేశ్వర్లు తెలిపారు వీరిని పాఠశాల ప్రిన్సిపల్ మస్తాన్ వలి అధ్యాపక బృందం అభినందించారు.

## నియోజకవర్గ క్రీడల్లో జడ్పీ బాలుర స్కూల్ విద్యార్థుల విజయభేరి



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 27): జిల్లాస్థాయి క్రీడలకు 25 మంది జడ్పీహెచ్ఎస్ బాయ్స్ మార్కాపురం విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.ఎస్ జి ఎఫ్ ఐ నియోజకవర్గ క్రీడలలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో ఈనెల 24 న అథ్లెటిక్స్, యోగ, బ్యాడ్మెంటన్, చెస్ క్రీడలు, 26న కబాడీ, కోకో, వాలీబాల్ గేమ్స్ నందు నియోజకవర్గం పరిధిలోని 4 మండలాల నుంచి ఎన్నికైన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ రెండు రోజులలో జరిగిన వివిధ క్రీడలలో బాలుర పాఠశాల విద్యార్థులు అభి 9వ తరగతి విద్యార్థి ఫుట్బాల్ నందు రాష్ట్ర స్థాయికి, హై జంప్ నందు ద్వితీయ బహుమతి, రాజశేఖర్ కబాడీ, కోకో, కాశీం వలి కబాడీ కోకో, కొండయ్య కబాడీ, కౌశిక్ చెస్, జయకృష్ణ యోగ, నారాయణ సమీర్ బ్యాట్మెంటన్,మహేష్ 100 మీటర్స్, కబాడీ, మల్లీ కబాడీ, ఉదయ్ సింగ్ పరుగు పందెం, శ్రీనివాసులు కబాడీ లలో విజయభేరి మోగించి 25 మంది విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడలకు ఎంపిక అయ్యారు. వీరిని శుక్రవారం పాఠశాలలో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, ఇన్చార్జ ప్రధానోపాధ్యాయులు శ్యాం సుభాకర్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎం జాహ్నవి ప్రియ, చెన్న కృష్ణ సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్యాం సుధాకర్ మాట్లాడుతూ మన పాఠశాలకు 100 వసంతాల చరిత్ర ఉందనిఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు అనేక రంగాలలో ఉన్నతమైన స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# పౌష్టిక ఆహారం తీసుకొని రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మార్చాలి



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 27): ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టిక ఆహారం తీసుకొని లబ్ధిదారులు రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చాలని సూపర్వైజర్ రవి కుమారి, బుజ్జి లు పిలుపు నిచ్చారు. పౌష్టికాహారం సంపూర్ణ ఆరోగ్యం గురించి తల్లులకు అంగన్వాడి మార్కాపురం అర్బన్ సెంటర్ సూపర్వైజర్ రవి కుమారి, బుజ్జి ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. బాలింతలు సైతం సమతుల పౌష్టికాహారం తీసుకోవడం వల్ల చంటి బిడ్డలకు తల్లిపాలు సమృద్ధిగా అందుతాయని అన్నారు. ఆకుకూరలతో పాటు బొప్పాయి లాంటి పండ్లు తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగు పడుతుందని ప్రజలు ఆకుకూరలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని తద్వారా వ్యాధులు సోకే అవకాశం చాలా తక్కువ అని తెలిపారు. వచ్చిన బిడ్డకు ముర్రుపాలు అమృతంతో సమానమని బాలింతలు పిల్లలను ఆరోగ్యంగా పంచుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం పౌష్టికాహారం పై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, గర్భిణీలు, బాలింతలతో పాటు అంగన్వాడి కార్యకర్తలు ఇందిరా బాయ్, రమాదేవి, కోటమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన దరిమడుగు విద్యార్థులు



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్27): ఎస్ జి ఎఫ్ ఐ నియోజకవర్గ స్థాయిలో ఈ నెల 24, 25 తేదీలలో మార్కాపురంలో జరిగిన ఆటల పోటీలలో దరిమడుగు హై స్కూల్ విద్యార్థులు వివిధ విభాగాలలో జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో బి వెంకటేష్ జె.నిఖిల్ జె వెంకీ ,వి. స్వీటీ ఎం మోషే కే జాన్ హస్ చైతన్య అండర్ 14 కు, అండర్ 17 విభాగాలలో ఎంపికైన బాలురు, అండర్ 17 అండర్ 14 విభాగాలలో ఎంపికైన బాలికలలో ఎన్. నాగమల్లేశ్వరి, ఓ. ప్రవళిక ,డి. నూర్జహాన్ ,టీ కమల , యోగాలో జే .నిఖిల్ తేజ డి. నాగులు టీ. గణేష్ ఎంపికయ్యారు.వీరిని ఆటలలో వ్యాయామ ఉపాధ్యాయుడు బాబురావు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. తిరుపతిరెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

# పోషకాహారం తోనే ఆరోగ్యం - సిడిపిఓ సుశీల



అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 27): పోషకాహారం తోనే ఆరోగ్యం లభిస్తుందని సిడిపిఓ సుశీల తెలిపారు. మండల కేంద్రమైన తర్లుపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తర్లుపాడు ప్రాజెక్ట్ సూపర్ వైజర్ కృష్ణవేణి ఏర్పాటు చేసిన పోషకాహార వారోత్సవాల కు మార్కాపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సుశీల విచ్చేసి కిషోర బాలికలకు పోషకాహార వలన కలిగే ప్రయోజనాలు గురించి తెలిపారు. రాగులు, సజ్జలు, జొన్నలు, మొలకెత్తిన గింజెలు తినడం వలన పోషకాలు లభించి మంచి ఆరోగ్యం వస్తుందని, ఆకు కూరలు లో పోషకాలు ఎక్కువ గా ఉంటాయని అందువల్ల వాటిని ఎక్కువ గా తినాలని అన్నారు. మాంసకృత్తులు,పిండిపదార్థాలు,కొవ్వుపదార్థాలు, పీచు పదార్ధము, విటమిన్లు, ఖనిజ లవణాలు, నీరు తీసుకోవాలని సూచించారు. అంతేకాక బాల్య వివాహాలు చేసుకోకుండా ఉన్నత మైన చదువు లు చదివి మంచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు గోసు శ్రీనివాసులు మాట్లాడుతు గర్భంతో ఉన్నప్పుడు, తల్లి బిడ్డకు పాలిస్తున్నప్పుడు, అదనపు ఆహారం, మరింత జాగ్రత్త అవసరం, బిడ్డకు 4 నుండి 6 నెలల వయస్సు వచ్చేదాకా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తెలిపారు. తల్లి పాలను రెండేళ్ళ వరకు ఇవ్వవచ్చునని, శిశువులకు 4–6 నెలల వయస్సులో అదనపు ఆహార పదార్థాలను ఇవ్వాలని తెలిపారు. ఆరోగ్యంగా వున్నా,జబ్బున పడినా, పిల్లలు, కౌమార దశలో వున్న వాళ్ళు తగిన ఆహారాన్ని సరిపడినంత తీసుకోవాలి, ఆకుకూరలు, ఇతర కూరగాయలు, పళ్ళు సమృద్ధిగా వాడాలని వంట నూనెలు,జంతు సంబంధ ఆహారపదార్థాలను పరిమితంగా వాడుతూ వనస్పతి, నెయ్యి, వెన్నలను అరుదుగా మాత్రమే వాడాలన్నారు. అతిగా ఆహారాన్ని తినకుండ, ఎక్కవు బరువు, స్థూలకాయాన్ని నిరోధిస్తూ ఉప్పును పరిమితంగా వాడి శుభ్రమైన, సురక్షితమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను, వంట పద్ధతులను అనుసరించాలని తెలిపారు. అనంతరం తర్లుపాడు మండల అంగన్వాడీ టీచర్స్ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి ఆహారాన్ని రుచి చూసారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పరిమళ, ఆదిలక్ష్మి మండలంలోని అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# ఇసుక సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం



- కందుల రామిరెడ్డి .. పీవీ కృష్ణారావు

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 27): మార్కాపురం భవన నిర్మాణ కార్మికులు శుక్రవారం టిడిపి అసెంబ్లీ పోల్ మేనేజ్మెంట్ నాయకులు కందుల రామిరెడ్డి ని, మార్కాపురం బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి పివి. కృష్ణారావు ను కలిసి ఇసుక లేక పనులు లేక వేలాది మంది కార్మికులు ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. నాయకులు వెంటనే స్పందించి పై అధికారులతో మాట్లాడి త్వరలో సమస్యను పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు తోట అంజి, లింగాల నాగరాజు, భాష, వెంకటేశ్వర్లు కార్మికులు ఉన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి.బాలయ్య బాధ్యతల స్వీకరణ



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 27): అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ గా డి.బాలయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మైలవరం డి టి ఎఫ్ సిఐ గా పని చేస్తూ మార్కాపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ గా పదోన్నతిపై వచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పని చేస్తా అని స్పష్టం చేశారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఎన్నికైన మీర్జపేట హైస్కూల్ విద్యార్థులు



అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 27): మండలంలోని మీర్జపేట గ్రామం లో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మార్కాపురం నియోజకవర్గ స్థాయిలో అండర్ -14,అండర్ -17 స్పోర్ట్స్ నందు ప్రతిభ కనపరిచి జిల్లాస్థాయిలో ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయులు కె ప్రవీణ్ కుమార్ తెలిపారు.కోచ్ గా వ్యవహరించిన స్వామి కుమార్, సంజీవ్ కుమార్ లకు అభినందనలు తెలిపారు. ఎన్నికైన విద్యార్థులు ప్రదీప్ కుమార్, ఆనంద్, కాశీ నారాయణ, శివశంకర్ రెడ్డి, స్నేహ శ్రీ, లక్ష్మి, లింగేశ్వరి, రవితేజ, శివ, గోపి, సాజిదా, దేవి ప్రియలను గ్రామస్థులు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఇలా ఊరికి పాఠశాలకు ఇంకా ఎంతో మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు.

## చిన్న దోర్నాల పాఠశాలలో వైద్య శిబిరం




అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (సెప్టెంబర్ 27): చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ యం.యాగ్నిక్ ఆధ్వర్యంలో చిన్న దోర్నాల యం.పి. యూ.పి పాఠశాల నందు వైద్య శిబిరము నిర్వహించి చిన్నచిన్న వ్యాధుల తో బాధపడుతున్న విద్యార్థులకు మందులు పంపిణీ చేయటము జరిగినది. ఈ సందర్భముగా విద్యార్థులకువ్యక్తి గత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి ఆరోగ్య విద్య బోధించటం జరిగినది.పాఠశాల వెనుక భాగంలో నీరు నిలువ ఉన్న ప్రాంతంలో దోమ లార్వా వృద్ధి చెందకుండా ఫ్రై డే డ్రై కార్యక్రమంలో భాగంగా ఎబెట్, యాంటీ లార్వా చల్లటం జరిగినది. గ్రామ ప్రజలకు ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని లేని పక్షంలో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సంభవించే అవకాశం ఉన్నది కావున ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చింతల సి.హెచ్.ఓ, పి.మంత్రు నాయక్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మండ్ల . శ్రీనివాసులు పాఠశాల విద్యకమిటి చైర్మన్ యక్కలి సుబ్బారావు, వైద్య సిబ్బంది ఎస్తేర్ రాణీ, ఏ. భరత్ భూషణ్, జే.వేంకటేశ్వర రెడ్డి,కే.వి.రాణీ, నాగలక్ష్మి, వాలిబాయి,సుబ్బాయమ్మ, యం.నాగలక్ష్మి, టి.ప్రియాంక లు పాల్గొన్నారు.

## నలంద హైస్కూల్లో స్వచ్ఛతాహి సేవ మానవ హారం కార్యక్రమము



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 27): నలందా హైస్కూల్లో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరిసరాలు - పరిశుభ్రత పై యం ఈ ఓ ఆంజనేయులు అవగాహన కల్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో చేతులు కలిపి పరిశుభ్రత పై అవగాహన పెంచడానికి పరిశుభ్రత పట్ల నిబద్ధతను ప్రదర్శించడానికి, చేతులు శుభ్ర పరచుకొనే విధానాలు తెలియజేసి మానవహారం నిర్వహించి విద్యార్థులు , ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పద్మజ ఓబులరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# పొదిలిలో ప్రాయశ్చిత్త సంప్రోక్షణ కార్యక్రమం



అగ్ని న్యూస్,పొదిలి (సెప్టెంబర్ 27):తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు ప్రసాదానికి జరిగిన అపరాధానికి ప్రాయశ్చిత్తంగా క్షీరాభిషేకం, పంచామృత అభిషేకాలు, జలాభిషేకం, సంప్రోక్షణ మొదలగు కార్యక్రమాలు శుక్రవారం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ వీరి సతీమణి మాధవి లు, తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షులు శ్రీమతి సోమిశెట్టి శ్రీదేవి,రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ పాల్గొన్నారు. పొదిలి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాల నుండి ఆర్యవైశ్య సంఘాలు వాసవి క్లబ్, విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో మహిళలు , భక్తులు మేళ తాళాలతో పెద్ద బస్టాండ్ చిన్న బస్టాండ్ ల మీదుగా భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి వందల సంఖ్యలో జల కళశాలతో తరలి వెళ్ళగా అక్కడ వేద పండితులు స్వామివారికి సంప్రోక్షణకార్యక్రమం క్షీరాభిషేకం పంచామృతాభిషేకాలు నిర్వహించారు.

# నేడు వైసీపీ ఆధ్వర్యంలో పాప ప్రక్షాళన కార్యక్రమం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 27): చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు, పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు సెప్టెంబరు 28 వ తేదీన (శనివారం) యర్రగొండపాలెం మిల్లంపల్లి వేణుగోపాల స్వామి ఆలయ రోడ్డు లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో జరిగే పూజల్లో పాల్గొనాలని యర్రగొండపాలెం మండల పార్టీ అధ్యక్షులు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి తెలిపారు. యర్రగొండపాలెం మండల ప్రజా ప్రతినిధులు మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ లు జిల్లా స్థాయి పదవులు ఉన్నవారు, సచివాలయ కన్వీనర్ లు, గృహ సారథులు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరూ ఈ పూజ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth



## స్వర్ణాంధ్ర 2047 పై అవగాహన



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (సెప్టెంబర్ 27): దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర 2047 పై శుక్రవారం విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం  కావాలని అభివృద్ధి కొరకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలని విషయాలు పై ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం 3.4 పంచాయతీ కార్యదర్శులు కృపాచారి. బ్రహ్మాచారివెల్ఫేర్ అసిస్టెంట్ రమణారెడ్డి ప్రిన్సిపల్  సావిత్రి పాల్గొన్నారు.

## కంభం లో దొంగలు



అగ్ని న్యూస్,కంభం(సెప్టెంబర్ 27): మండల కేంద్రం కంభం లోని జయశ్రీ మార్కెట్ దగ్గర ఉన్న లలిత మోటార్  ఏజెన్సీ షాప్ లో దొంగలు పడ్డారు. చోరీ జరిగినట్లు గుర్తించిన షాప్ వర్కర్లు కంభం పోలీసు వారికి  తెలియజేశారు. అనంతరం పోలీసు లు ఒంగోలు నుండి క్లూస్ టీము ని రంగంలో దించారు. క్లూస్ టీము వచ్చి షాపులో వేలిముద్రలు సేకరించారు , కంభం పోలీస్ లు మాట్లాడుతూ షాప్ లో 50 వేల రూపాయలు నగదు, కరెంటు వైర్ కట్టలు , సీసీటీవీ ఫుటేజ్ హార్డ్ డిస్కులు తీసుకు వెళ్లారని . జరిగిన చోరీ పై కేసు నమోదు చేసి  దర్యాప్తు  జరుపుతున్నామని  కంభం ఏ ఎస్ ఐ  తెలియజేశారు.



# ఎస్ టి యు ఆధ్వర్యంలో 29 న ఆన్లైన్ టెట్ మోడల్ టెస్ట్

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 27): ఎస్ టి యు ఏపీ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఆన్లైన్ మోడల్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు కే ఎర్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జి నరసింహారెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. భవిష్య అకాడమీ కనిగిరి వారిచే అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి 29 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఆన్లైన్ ద్వారా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని దీనికి సంబంధించి ప్లే స్టోర్ ద్వారా భవిష్య అకాడమీ కనిగిరి యాప్ డౌన్లోడ్ చేసుకుని చేసుకొని పరీక్షలు రాయవలసిందిగా వారు కోరారు. పరీక్షలో ప్రతిభ చూపిన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అంద చేయడం జరుగుతుందని మరిన్ని వివరాలకు 9000277050, 8185010221, 9440248772 లను సంప్రదించాలని కోరారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)